నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023
SIDDIPET
పేజీలు PAGES : 12

‘50 ఏండ్లు గోస పోసుకుని, రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ ఇవాళ కొత్త రూపంతో మళ్లా వస్తున్నది. మోసపోతే గోస పడతాం. కాంగ్రెస్ హయాంలో మంజీరా నదిని ఎండబెట్టింర్రు.. దుమ్ము లేపింర్రు.. మహబూబ్‌నహర్, ఫత్తేనహర్ కాల్వల్లో చెట్లు మొలిచినయ్. ఇవాళ హెలికాప్టర్‌లో వస్తూ మంజీరా నదిని చూశా.. నాడు ఎట్లుండే.. ఇవాళ ఎట్లయ్యింది.. నేడు మంజీరా నదిలో నీళ్లు కనపడుతున్నాయి. కాల్వలు ఆధునీకరించుకున్నం. పచ్చని పంట పొలాలు కనపడుతున్నాయి. 40 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది.. ఇంక ఎక్కడికి సాగునీరు రాలేదో ఆ ప్రాంతానికి సాగునీరు నేనే తీసుకొస్తా. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో మీకండ్ల ముందు ఉంది. పేదల సంక్షేమం, కరెంట్, సాగు నీరు, ఐటీ, సంక్షేమం తదితర అన్ని పనులు, చేసుకున్నం. మనం సంక్షేమంలో నెంబర్‌వన్‌లో ఉన్నం. మనకు మరెవరూ సాటిలేరు. ఈసారి కూడా మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించండి’ - మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

మన పాలనలో..

జీవనదిని ఎండబెట్టింది కాంగ్రెస్సే

# మంజీరా నిండా నీళ్లే..

లోపలి పేజీల్లో..



మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి పద్మ

- మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది..
- ఎక్కడికి సాగునీరు రాలేదో..అక్కడికి నేనే తీసుకొస్తా
- మొన్ననే మెదక్‌కు వచ్చిన.. మీరు అడిగినవన్నీ ఇచ్చా..
- మళ్లీ పద్మను గెలిపించండి..మీపనులన్నీ చేసే బాధ్యత నాది..
- పద్మకు.. కాంగ్రెస్ నుంచి నిలుచున్నోన్నికి ఏమైనా పోలిక ఉందా..?
- ఎవడో చెప్పిండు అని ఓటువేస్తే, ఆ ఓటే మనల్ని కాటేస్తుంది..
- ఎన్నికలు వచ్చాయంటే ఆగం ఆగం కావద్దు
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- గులాబీమయమైన మెదక్.. భారీగా వచ్చిన జనం

**మెదక్ జిల్లాకేంద్రంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో** బుధవారం స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సభలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఈ సభకు భారీగా ప్రజలు తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారు. సభా ప్రాంగణం మొత్తం జై కేసీఆర్.. జైజై కేసీఆర్.. కారు జోరు.. ప్రతిపక్షాలు బేజారు అంటూ నినాదాలు మిన్నంటాయి. యువకుల కేరింతలు, మహిళల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. *- సిద్దిపేట, నవంబర్ 15(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్*



సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు మాటముచ్చట

జనసంద్రమైన మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తథ్యం

- సీఎం కేసీఆర్ దీవెనలతో పేదలకు అండగా ఉంటా..
- నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తా..
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలంలో అపూర్వ స్వాగతం
- పల్లా ప్రచారానికి ఉప్పెనలా తరలివస్తున్న జనం
- పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

- గెలిపిస్తే.. నెలరోజుల్లో జీవో తెస్తా..
- అభివృద్ధి చేస్తా.. అవకాశమివ్వండి



ఆకునూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

9

**చేర్యాల రెవెన్యూ డివిజన్** ఏర్పాటు ఖాయమని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ దీవెనలతో పేదలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చేర్యాల మండలంలోని రాంపూర్, కాశగుడిసెలు, ఆకునూరు, కొత్తదొమ్మాట, చుంచనకోట, వీరన్నపేట, మాసిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. అవకాశం ఇస్తే జనగామ నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని కోరారు. తన దవాఖానలో జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మూడు గంటలు కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. *–చేర్యాల, నవంబర్ 15*

# ఉత్కంఠకు తెర

12

- బరిలో 95 మంది
- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- అత్యధికంగా గజ్వేల్ నుంచి 44, అత్యల్పంగా దుబ్బాక నుంచి 11 మంది పోటీ
- ఊపందుకోనున్న ప్రచారం



**అసెంబ్లీ సాధారణ** ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మొత్తం 95 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి 44, అత్యల్పంగా దుబ్బాక నియోజకవర్గం నుంచి 11 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. *–సిద్దిపేట/సిద్దిపేట అర్బన్, గజ్వేల్/ దుబ్బాక/ హుస్నాబాద్, నవంబర్ 15*